క్లుప్తంగా

బాధితురాలికి బాసట



భీమవరంలో చికిత్స పొందుతున్న సుభాషిణితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను చూడాలని ఉందని కోరడం హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన సంఘటన ఇది. వీరవాసరం మండలంలోని మత్స్యపురి గ్రామానికి చెందిన కేవీఎల్ నర్సింహారావు కుటుంబం కొంతకాలంగా వీరవాసరంలో నివాసముంటున్నారు. ఆయన సతీమణి సుభాషిణి అనారోగ్యంతో భీమవరంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే బుధవారం ఆమె తనకు ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను చూడాలని ఉందని భర్త నర్సింహరావుకు చెప్పడంతో విషయం తెలిసిన శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్లి సుభాషిణిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. దీంతో సుభాషిణి ఎంతో సంతోషం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు తదితరులున్నారు.

పీఎస్‌ఎం స్కూల్లో డీవైఈఓ తనిఖీ



భీమవరంలోని పీఎస్‌ఎం గరల్స్ హైస్కూల్లో తనిఖీ చేస్తున్న డీవైఈఓ

సాక్షి, భీమవరం: స్థానిక పొట్టి శ్రీరాములు మునిసిపల్ (పీఎస్‌ఎం) గరల్స్ హైస్కూల్లో బుధవారం డీవైఈఓ డి.శ్రీరామ్ అకస్మికంగా తనిఖీ చేశారు. సమ్మెటివ్ పరీక్షల నిర్వహణను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని జె.సుధారాణి, ఉపాధ్యాయులు వీఎం రాధాకృష్ణ, ఎ.సత్యసుధ పాల్గొన్నారు.


కేజీఆర్‌ఎల్‌లో ఫార్మసీ కోర్సులు ప్రారంభం

సాక్షి, భీమవరం: స్థానిక కేజీఆర్‌ఎల్ ఫార్మసీ కళాశాలలో బుధవారం బీఫార్మసీ, ఎం ఫార్మసీ, నూతనంగా డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఫార్మసీ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బి ఫార్మసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మోపిదేవి భారతి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు మెరగాని అప్పారావు, వబిలిశెట్టి కనకరాజు, కార్యదర్శి మెంటే రామ్మనోహర్, కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్, నల్లం వీరస్వామి, యిర్రింకి సూర్యారావు, ఫార్మసీ డైరెక్టర్ కవల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం

ఆకివీడు: స్థానిక నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం-2లోని 6వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడో రోజు గురువారం సాయంత్రం 3 గంటలకు ప్రారంభం కానుందని నగర పంచాయతీ మేనేజర్ వెంకటేశ్వరరావు బుధవారం విలేకరులకు తెలిపారు. ముఖ్యఅతిథులుగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, నియోజకవర్గం పరిశీలకులు రైతు సూర్యప్రకాశరావు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి పాల్గొంటారని పేర్కొన్నారు.

రాజమండ్రిలో పింఛన్ అందించిన వలంటీర్



వెంకటేశ్వరరావుకు పింఛన్ ఇస్తున్న దృశ్యం

పాలకోడేరు: మోగల్లుకు చెందిన వృద్ధుడు మామిడిశెట్టి వెంకటేశ్వరరావు శ్వాసకోస వ్యాధితో రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో వలంటీర్ గూడూరి ఝాన్సీ తన సొంత ఖర్చులతో రాజమండ్రి వెళ్లి పింఛన్ అందజేశారు. వెంకటేశ్వరరావు ఝాన్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించాలి

అత్తిలి: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల లైఫ్ సర్టిఫికెట్ల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రామన్నపేటలో గల రిటైర్డు ఎంప్లాయీస్ భవనంలో లైఫ్ సర్టిఫికెట్స్ జీవన ప్రమాణం ద్వారా తీసుకుంటున్నామన్నారు. పెన్షనర్లు తమ ఆధార్‌కార్డు, మొబైల్‌ఫోన్ వెంట తీసుకురావాలని ఆయన కోరారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు

పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం దొడ్డనపూడి, ఏలురుపాడు, జువ్వలపాలెం, కలవపూడి, పల్లిపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దొడ్డనపూడిలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కరోనా కష్టాల్లో ఉన్నప్పటికీ సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది పింఛన్ పెంచుకుంటూ లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ఆరోపించారు. ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని అధికారంలోకి రావాలన్నారు. మూడేళ్లలో ప్రతి ఏటా రూ.250 పింఛన్ సొమ్ము పెంచుకుంటూ లబ్ధిదారులకు ఇస్తున్నామని, జనసేన, టీడీపీ పార్టీలకు చెందిన వారికీ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్ ఒక్కరేనని తెలిపారు. ఆ గ్రామాల్లో గ్రామ సర్పంచులు, అధికారులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, కలవపూడి సొసైటీ అధ్యక్షుడు పెనుమత్స ప్రసాద్ రాజు, యిర్రింకి వీర రాఘవులు, గుండా సాయి, ఆరేటి రంగారావు, యిర్రింకి కాశీజగన్నాథం, చెన్నం శెట్టి దేవి వరప్రసాద్, కొల్లి వెంకట రామారావు, కొల్లి సూర్య సుబ్బారాయుడు, కొల్లి తారక రంగారావు, కొల్లి చిన పేరయ్య, తెనాలి విజయ్ పాల్గొన్నారు.

సంక్షేమంలో రాజీలేని పాలన

పాలకోడేరు: సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించడంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజీలేని పాలన అందిస్తున్నారని ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అన్నారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు, గొల్లలకోడేరు, కుముదవల్లి, గరగపర్రు గ్రామాల్లో బుధవారం పింఛన్ల వారోత్సవాలు నిర్వహించారు. విస్సాకోడేరులో ఎంపీపీ చంటిరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు సీఎం జగన్ పింఛన్ల సొమ్ము పెంచారని చెప్పారు. సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, పెన్మెత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, ఎంపీటీసీ బొల్లం గాంధీ, డీఆర్ స్వర్ణలత, కొండపల్లి శ్రీనివాస్, పైలా శ్రీదేవి, సామంతపూడి మాద్రాజు, దుండి అశోక్ బాబు, వనుము సోమేశ్వరరావు పాల్గొన్నారు.



విస్సాకోడేరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చంటిరాజు



జువ్వలపాలెంలో పింఛన్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కుప్పనపూడిలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ



ఉణుదుర్రులో పింఛన్ అందిస్తున్న కన్వీనర్లు



కొమరాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మలిదశలో అండగా పింఛన్

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తోన్న వివిధ రకాల పింఛన్ మలిదశలో ఉన్న వారికి అండగా ఉంటుందని యండగండి సర్పంచ్ గోగుల మండ చినకృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ దత్తాల సుజారాణి అన్నారు. బుధవారం యండగండిలో 24 మంది కొత్త లబ్ధిదారులకు వారు పింఛన్లు అందజేశారు. సచివాలయ కన్వీనర్లు వేణు, ప్రసంగి, టోని, సూరమ్మ, వెంకటక్ష్మి, సర్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదిద్దాం

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదిద్దామని ఉణుదుర్రు గ్రామ సచివాలయ కన్వీనర్లు కూనపరాజు వర్మ, గొర్రుముచ్చు సుందర్‌కుమార్, రెడ్డి కనకదుర్గ అన్నారు. ఉణుదుర్రులో కొత్తగా మంజూరైన ఏడుగురికి వారు బుధవారం పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పెన్షనర్లలో ఆనందం

ఆకివీడు : పెన్షనర్లలో ఆనందం వెల్లివిరుస్తోందని ఎంపీపీ కఠారి జయలక్ష్మి అన్నారు. మండలంలోని దుంపగడప, అయిభీమవరం, చెరుకుమిల్లి, కుప్పనపూడి, అజ్జమూరు గ్రామాల్లో బుధవారం ఆమె లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, సర్పంచ్‌లు చెలంకూరి చలపతి రావు, నందమూరి ప్రకాశం, ముద్దే విశ్వేశ్వరరావు, ముత్యాల అనురాధ, నాయకులు పిన్నమరాజు శ్రీనివాసరాజు, ముత్యాల శివన్నారాయణ, నాయకులు కొట్టు మాణిక్యాలరావు, కోయ అయ్యన్న, మెంటే లక్ష్మణరావు, ఎరిచర్ల సాంబర్లిన్ పాల్గొన్నారు.

కొమరాడలో పింఛన్ల పంపిణీ

భీమవరం అర్బన్: పింఛన్ పెంపుతో అవ్వ తాతల మోముల్లో ఆనందం వెల్లువిరుస్తుందని సర్పంచ్ రాట్నాల రామకృష్ణ స్వామి అన్నారు. మండలంలోని కొమరాడ గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు నగదును బుధవారం ఆయన పంపిణీ చేశారు. రాట్నాల నాగేశ్వరరావు,రాట్నాల సత్యనారాయణ, బేతాళ సంతోష్, కార్యదర్శి పార్వతి, వీఆర్‌వో పెంటయ్య పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి



మండల పరిషత్ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ

పాలకోడేరు: మండల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణ రాజు అన్నారు. పాలకోడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సాయంత్రం ఎంపీడీఓ మురళీ గంగాధర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెల్లడించారు. ఎంపీపీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధంపై అవగాహన కల్పించాలి

వివిధ శాఖలతో నిర్వహించిన సమీక్షలో పంచాయతీ విస్తరణ అధికారి వి.రెడ్డియ్య మాట్లాడుతూ జనవరి 26 నుంచి అమలయ్యే ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మోగల్లు, శృంగవృక్షం గ్రామాల్లో డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఎస్ నరేష్, కోఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటలక్ష్మి, షేక్ పాపా సాహెబ్, పాల జ్యోతి, తంగేళ్ల మంజుల, ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, కునాధ రాజు వెంకట నాగలక్ష్మి, కొత్తపల్లి స్వాతి, కరోతి వెంకటలక్ష్మి,లక్ష్మి తులసి, తహసీల్దార్ హుస్సేన్, పంచాయతీరాజ్ ఏఈ విజయ్ కుమార్ రాజు, ఆర్‌అండ్‌బీ ఏఈ ఎం.శ్రీనివాస్ యాదవ్, వెలుగు ఏపీఎం రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు సవరం సత్యకృష్ణ, వేగేశ్న పార్వతి, పంచాయతీ సర్పంచ్లు బొల్లా శ్రీనివాస్, జంగం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనతో గడపగడపలోనూ ఆనందం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: పేదవాడు లక్షాధికారి కావాలనే ఆశయంతో పలు సంక్షేమ పథకాల్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం-2లో 3వ వార్డులో రెండవ రోజు, 4వ వార్డులో మొదటి రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ పేదల అభివృద్ధే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల్ని క్యాలండర్ ప్రకారం బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి సొమ్ము జమ చేస్తున్నట్టు తెలిపారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని నెలరోజుల్లోనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అమలవుతోన్న పథకాలు దేశంలోనే ప్రథమంగా నిలుస్తున్నాయని కొనియాడారు. రాష్ట్రం, ప్రజలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ సీఎంగా జగన్‌నే గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డులో వచ్చిన డ్రెయినేజీ, రోడ్లు, మంచినీటి సమస్యలను నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగాజ్యోత్స్న, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, తిమ్మారెడ్డి మాధవి, గుండుగొలను సావిత్రి, ఎండీ జక్కి, నాయకులు మేకా పార్వతి, కేశిరెడ్డి మురళి, నంద్యాల సీతారామయ్య, గాలి సామ్రాజ్య, జి.ధనరాజు, అంబటి రమేష్, మోరా జ్యోతి, షేక్ హుస్సేన్, అందె రాజబాబు, అందె జలదుర్గ, గోబేరు వెంకట రమణ, తిప్పా దుర్గాభవాని, కుంకట్ల దానయ్య, కేశిరెడ్డి దుర్గారావు, వాడపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడు 4వ వార్డులో మహిళతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

టిడ్కో గృహాలకు వేగంగా రిజిస్ట్రేషన్లు



టిడ్కో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సాక్షి, భీమవరం: టిడ్కో లబ్ధిదారులకు ఇప్పటికే 2 వేల గృహాలను అప్పగించామని, మిగిలిన వాటినీ త్వరలోనే అప్పగిస్తామని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తున్నామ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. టిడ్కో అధికారులతో బుధవారం సాయంత్రం ఆయన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. లక్ష్యం మేరకు లబ్ధిదారులకు అన్ని వసతులతో గృహాలను అప్పగిస్తున్నామన్నారు. ప్రస్తుతం వాడుకపు నీటిని శుద్ధి చేసే ఎస్‌టీపీ ట్యాంకు పనులు పూర్తయ్యాయని, మిషనరీ బిగించాల్సి ఉందని అన్నారు. ఎస్‌ఈ బి.శ్రీనివాస్, ఈఈ స్వామి నాయుడు, డీఈ నాగేశ్వరి, ఏఈ బి.పూర్ణచంద్ర కుమార్, ఎల్‌అండ్‌టీ యోగనాథ్ పాల్గొన్నారు.

ఓహెచ్‌బీఆర్‌ల మంజూరు

భీమవరం నియోజకవర్గంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ గ్రిడ్ పథకంలో వీరవాసరం, భీమవరం మండలాలకు నాలుగు ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు (ఓహెచ్‌బీఆర్) మంజూరయ్యాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. వీటి నిర్మాణంపై బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ గ్రిడ్ పథకం ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల నరసాపురంలో శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భీమవరం, వీరవాసరం మండలాల్లో రెండు చొప్పున ఓహెచ్‌బీఆర్ నిర్మించేందుకు స్థలాలు గుర్తిస్తున్నామన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ పథకంలో రెండు మండలాలకు రూ.21 కోట్లు మంజూరు కాగా పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ వివరించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కె.ధనానంద్, జేఈ కనకరావు పాల్గొన్నారు.

జీవీఆర్ సేవలు ఎనలేనివి

చీరల పంపిణీ, పేదలకు అన్నదానం

భీమవరం (ప్రకాశం చౌక్): మున్సిపల్ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత గ్రంధి వెంకటేశ్వరరావు (జీవీఆర్) వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక జీవీఆర్ మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత జీవీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ మాజీ కన్వీనర్ కోడే యుగంధర్, నాయకులు ములపర్తి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నీరుల్లి కూరగాయ పండ్లు వర్తక సంఘం, జీవీఆర్ డైలీ మార్కెట్ వారి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. అన్నపూర్ణమ్మ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి గ్రంధి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్మన్‌గా పట్టణానికి అనేక సేవలు అందించారని గుర్తుచేశారు. కష్టంలో ఉన్నవారెవరైనా అండగా నిలిచేవారని, ముక్కు సూటిగా వ్యవహరించి, నిస్వార్థ రాజకీయాలతో ప్రజల మన్నలను పొందరని వివరించారు. ఎంపీపీ పేరిచర్ల నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, కోడే యుగంధర్, తోట భోగయ్య తదతరులు మాట్లాడుతూ పదవులకు న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి గ్రంధి వెంకటేశ్వరరావు అని, ఒక తరం రాజకీయాలను శాసించిన మున్సిపల్ చైర్మన్‌గా 50 ఏళ్ల స్వర్ణోత్సవాలను వైభవంగా నిర్వహించారని వివరించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రజలకు గొప్ప సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పంచారామక్షేత్రం చైర్మన్ కోడే విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్లు తిరుమాని ఏడుకొండలు, ఏఎస్ రాజు, గూడూరి ఉమాబాల, కామన నాగేశ్వరరావు, కొప్పుల సత్తిబాబు, నల్లం రాంబాబు, పేరిచర్ల సత్యనారాయణరాజు, రామాయణం సత్యనారాయణ, రామాయణం గోవింద్, తూటారపు ఏడుకొండలు, కొప్పుల రంగారావు, నరహరిశెట్టి అబ్బులు, ఆకుల శ్రీనివాస్, అల్లూరి రాజేష్, ఫణి రాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, చెన్ను చంటి, పెచ్చేటి ప్రసాద్, ఘూరోజు గణేష్, తదితరులు పాల్గొన్నారు.



గ్రంధి వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదగా పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సీసలిలో రైతుల రాస్తారోకో



సీసలిలో రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేస్తున్న దృశ్యం

కాళ్ల: రైతు భరోసా కేంద్రం ద్వారా అమ్మిన ధాన్యాన్ని రంగు మారిందంటూ మిల్లు యాజమాన్యం తిరస్కరించటాన్ని వ్యతిరేకిస్తూ కాళ్ల మండలం సీసలి గ్రామం వద్ద రాష్ట్రీయ రహదారిపై ఆకివీడు మండలం చెరుకుమిల్లి రైతులు బుధవారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. చెరుకుమిల్లికి చెందిన వేగేశ్న శ్రీనివాసరాజు, పెద్దింటి జగన్మోహన్, పొట్నూరి శ్రీను, భలే కిచెన్ తదితరులు సుమారు 350 బస్తాల ధాన్యం లారీపై సీసలి రైస్ మిల్లుకు ఐదు రోజుల కిందట తీసుకొచ్చారు. రైస్‌మిల్ యజమాని ధాన్యం రంగు మారిందనే సాకుతో బస్తాకు రూ.వెయ్యికి మించి ధర చెల్లించడానికి ముందుకు రాకపోవడంతో రైతులు రాస్తారోకో చేపట్టారు. ఘటనస్థలికి చేరిన ఎస్సై మల్లికార్జున్ రెడ్డి సూచనలతో రైస్‌మిల్ ప్రాంగణంలో రైతులు, నాయకులు బైఠాయించారు. రైస్ మిల్లర్‌తో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, తహసీల్దార్ కృష్ణారావు, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తదితరులు చర్చించారు. దీంతో ధాన్యానికి మద్దతు ధర చెల్లించేందుకు అధికారులు అంగీకరించారు. లారీ వెయిటింగ్ చార్జీలో రూ.20 వేలు రైస్ మిల్లర్, మిగిలిన రూ.10 వేలు రైతులు భరించేలా ఒప్పందం చేశారు. దీంతో రైతులు ఆందోళనను విరమించారు.

కంకణోత్సవం

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం ఆలయ అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసచార్యులు, తాడికొండ కోటేశ్వరరావు గుప్తా- సీతామహాలక్ష్మి దంపతుల కైంకర్యంతో కంకణోత్సవం (గాజుల ఉత్సవం) నిర్వహించారు. అనంతరం పద్మావతి మహిళా పారాయణం బృందం ఆధ్వర్యంలో మహిళలు కృష్ణాష్టకం పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాల వెంకటరత్నం, జానపాటి మధు, కడలి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంధులపాలిట దైవం లూయిస్ బ్రెయిలీ



ఉండిలో బ్రెయిలీకి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



ఆకివీడులో పరికరాలు అందజేస్తున్న చైర్‌పర్సన్ హైమావతి

ఉండి: లూయీ బ్రెయిలీ దివ్యాంగుల పాలిట దైవమని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ అన్నారు. బుధవారం ఉండి భవిత కేంద్రంలో బ్రెయిలీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాదిరాజు రంగరాజు మాట్లాడారు. ఉపాధ్యాయులు చంద్రకళ, తబిత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

భవిత సెంటర్‌లో బ్రెయిలీ జయంతి

సాక్షి, భీమవరం: స్థానిక గాలి రామయ్య మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత సెంటర్‌లో బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీసీ పి.శ్యామ్ సుందర్ మాట్లాడుతూ కంటి చూపు లేని వారికి లూయిస్ బ్రెయిలీ తన లిపి ద్వారా వెలుగు ఇచ్చాడని ప్రశంసనీయుడన్నారు. ఐఈ కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఏఎస్ ఓ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయిని బేబీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాల పంపిణీ

ఆకివీడు: దివ్యాంగులకు అవసరమైన పరికరాల్ని అందజేయడం అభినందనీయమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. స్థానిక సంతపేట భవిత స్కూల్‌లో దివ్యాంగ పిల్లలకు ఆమె పరికరాలు పంపిణీ చేశారు. ఎంఈఓ ఎ.రవీంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్ తిరుమారెడ్డి మాధవి, కోఆప్షన్‌సభ్యుడు ఎండీ జక్కి, జి.ధనరాజు, అల్లాడి నటరాజ్, హెచ్‌ఎం. హేమలత, జి.మధుసూధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

భీమవరం (ప్రకాశంచౌక్): లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవం డాక్టర్ యూవీ రమణరాజు అంధ విద్యాలయంలో, శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్ఞాన ప్రసూన కార్యక్రమం ప్రారంభించి లూయిస్ బ్రెయిలీ అంధుల పాలిట భగవంతుడు అని, ఆయన స్ఫూర్తితో భీమవరంలో డాక్టర్ యూవీ రమణరాజు అంధులకి చేస్తున్న సేవ వెలకట్టలేనిదన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ దీప్తి వర్మ, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.